- ఐఆర్ఎస్ అధికారిణి జెండర్ మార్పునకు కేంద్రం ఓకే
- టైర్లులేని క్యాప్సుల్ కారు.. ఒక్క ఛార్జ్‌తో 80 కి.మీ.
- అమెరికాలో మరో తెలుగు విద్యార్థి మృతి
- మిస్ ఏఐగా మొరాకో 'సుందరి' కెంజాలేలి
- అమెరికా ఐటీ రంగంలో సంక్షోభం

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




టీమిండియా కొత్త కోచ్‌గా గంభీర్

బీసీసీఐ ప్రకటన

› 12


బుధవారం WEDNESDAY 10.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 35 ॥ వెల (Price) రూ.6.50

చవితి

బుధవారం, సూర్యోదయం: 5-48, సూర్యాస్తమయం: 6-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: చవితి ఉదయం 7-52 వరకు, తదుపరి పంచమి. నక్షత్రం: మఖ ఉదయం 10-15 వరకు, తదుపరి పూర్వఫల్గుణి. వర్జ్యం: రాత్రి 7-12 నుంచి రాత్రి 8-58 వరకు. రాహుకాలం: పగలు 12-21 నుంచి పగలు 1-59 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-27 నుంచి ఉదయం 9-19 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 11-15 నుంచి పగలు 11-59 వరకు. అమృతకాలం: ఉదయం 7-36 నుంచి ఉదయం 9-22 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




డీఎస్సీని వాయిదా వేయాలని, మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఎదుట మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

# తాడోపేడో తేల్చుకుంటం

## అర్ధరాత్రి ఉద్యోగ యాత్ర

- డీఎస్సీ వాయిదా వేయాల్సిందేనని అభ్యర్థుల హెచ్చరిక
- రెండోరోజూ కొనసాగిన డీఎస్సీ అభ్యర్థుల నిరసన
- ఓయూలో నిరుద్యోగులను వెంటాడిన పోలీసులు
- ఉద్యమం నాటి పరిస్థితులను తలపించిన క్యాంపస్
- అర్ధరాత్రి కాలినడకన 10 కిలోమీటర్లు పాదయాత్ర
- ఉగ్రవాదులం కాదు.. నిరుద్యోగులం అంటూ ఆగ్రహం

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూలై 9 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ వాయిదా వేయాలని రెండురోజులపాటు నిరాహారాలు మాని అభ్యర్థులు చేపట్టిన ఆందోళన రెండోరోజైన మంగళవారం ఉగ్ర రూపం దాల్చింది. డీఎస్ఈ ముట్టడి అనంతరం పోలీసులు సోమవారం రాత్రి పేట్లబురుజు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అభ్యర్థులను నిర్బంధించారు. అదేరోజు సాయంత్రం డీఎస్సీ షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేయడంతో భగ్గుమన్న › 3వ పేజీలో

## కోచింగ్ సెంటర్ల కుట్ర ఇది


### పరీక్షలు వాయిదా పడితే ఒక్కో ఇన్‌స్టిట్యూట్‌కు రూ.100 కోట్ల ఆదాయం

- కిరాయి మనుషులతో ధర్నాలు చేయిస్తున్నారు
- ప్రతి తలమాసినోడు డీఎస్సీ వాయిదా అంటున్నడు
- నిరాహారదీక్షల్లో కేటీఆర్, హరీశ్ ఎందుకు లేరు?
- పరీక్షల వాయిదాతో ప్రభుత్వానికే లాభం
- 1:100 నిష్పత్తిలో ఇస్తే వాళ్లే కోర్టుకు వెళ్తారు
- మేమొచ్చిన 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలిచ్చాం
- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర
- స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకే ప్రాధాన్యమిస్తాం
- మహబూబ్‌నగర్ కాంగ్రెస్ భేటీలో సీఎం రేవంత్



మహబూబ్‌నగర్, జూలై 9: రాష్ట్రంలో పరీక్షలు వాయిదా వేయాలన్న డిమాండ్ వెనుక కోచింగ్ సెంటర్ల మాఫియా కుట్ర ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉద్యోగార్థులకు మళ్లీ కోచింగ్ ఇవ్వడం ద్వారా ఒక్కో సెంటర్‌కు రూ.100 కోట్ల లాభాలు వస్తాయని ఆ సెంటర్లు ఆశపడుతున్నాయని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఏఎస్ఎన్ గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి › 3వ పేజీలో

# చేతిలో రాజ్యాంగం చేసేది కుతంత్రం



ఢిల్లీలో మంగళవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీనేత కేఆర్ సురేశ్‌రెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎంపీలు దీవకొండ దామోదర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర

## ఫిరాయింపులపై కాంగ్రెస్ రెండు నాల్కల వైఖరి

- ఆస్కార్ విజేతలా రాహుల్ పోజులొద్దు.. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడు
- ఎమ్మెల్యేల కోసం ఇంటింటికీ రేవంత్.. ఫిరాయింపులపై పోరాటమే
- న్యాయం కోసం రాష్ట్రపతిని కలుస్తం: మాజీ మంత్రి కేటీఆర్

ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎవరైనా సరే పార్టీ మారిన వెంటనే అభ్యర్థిత్వం రద్దయ్యేలా చట్టం చేస్తామని తుక్కుగూడ సభలో రాహుల్‌గాంధీ చెప్పారు. ఇప్పుడు ఇక్కడ మీరు చేస్తున్నదేంటి? మా ఎమ్మెల్యేలు ఒక్కొక్కరికీ రూ.50 కోట్లు ఇచ్చి బీజేపీ కొనుగోలు చేస్తున్నదని కర్ణాటక సీఎం సిద్దరామయ్య గగ్గోలు పెట్టారు. మరి ఇక్కడ మీరెంతకు కొంటున్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం కాంగ్రెస్‌కు ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంటుందా?

-కేటీఆర్

హైదరాబాద్, జూలై 9 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపుల నిషేధ చట్టానికి కాంగ్రెస్ పార్టీ తూట్లు పొడుస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్‌పై ఇక పోరాటం తప్పదని హెచ్చరించారు. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తెచ్చిందే తామని గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చెప్తూ రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు గ్రహీతలా నటిస్తున్నారని విమర్శించారు. చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకొని పోజులు కొట్టడం మాని ఆ స్ఫూర్తిని కొనసాగించాలని హితవు పలికారు. కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఢిల్లీ కేంద్రంగా ఎండగడతామని పేర్కొన్నారు. మంగళవారం › 2వ పేజీలో

### సీఎంగా మోకా వస్తే ధోకా చేస్తరా?

- క్యాబినెట్‌లోనే ప్రకటించిన మెగా డీఎస్సీ ఏమైంది?
- ఓయూలో మళ్లీ ఉద్యమంనాటి పరిస్థితులు
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

› 3

### మా ఓటమికి అనేక కారణాలు

- చేసినదాన్ని చెప్పుకోలేకపోయాం... ప్రజలతో గ్యాప్ నిజమే
- బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు మధ్య ఓట్ల తేడా 4 లక్షలు మాత్రమే
- రేవంత్‌కు రెండేండ్ల సమయమిస్తం : కేటీఆర్, హరీశ్

› 2

### మెడకు టవల్ బిగుసుకుని అంధుల పాఠశాలలో విద్యార్థి మృతి

నిర్లక్ష్యమే కారణం: బంధువులు

కరీంనగర్ జిల్లాలో ఘటన › 10

### చట్నీలో ఎలుక.. వడలో ఈగ

సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూలో ఘటన.. విద్యార్థుల ఆందోళన › 10



### మాడల్ స్కూల్‌లో ఫుడ్ పాయిజన్

35 మంది కళాశాల విద్యార్థినులకు అస్వస్థత › 10

## ఉద్యోగులకు ఫస్ట్‌కే జీతాలిస్తున్నం

# పని చేయాల్సిందే

- పంచాయతీల నుంచి సచివాలయం వరకు ఫేస్ రికగ్నిషన్ యాప్
- ఉద్యోగుల హాజరు నమోదు చేస్తాం.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- ఇకపై ఆకస్మిక తనిఖీలు చేస్తా.. అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- రూ.353.66 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

మహబూబ్‌నగర్, జూలై 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): 'ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తారీఖునే జీతాలు ఇస్తున్నామని, అందరూ కష్టపడి పనిచేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన నీటి పారుదల, వైద్య, ఆరోగ్య శాఖ, విద్య, సంక్షేమం, పర్యాటక శాఖలపై సమీక్ష నిర్వహించారు. అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిపై నివేదిక అందించాలని ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను పూర్తి చేయాలని చెప్పారు. పాలమూరు లిఫ్ట్ పనులు తప్ప ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్ నుంచి గ్రామపంచాయతీ వరకు త్వరలో ఫేస్ రికగ్నిషన్ యాప్ తీసుకొస్తామని, సచివాలయంలో హాజరు పరిశీలిస్తామని చెప్పారు. ఉద్యోగులు డుమ్మా కొడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాశాఖలో అందరికీ › 10వ పేజీలో



బల్కంపేట ఎల్లమ్మతల్లి ఆలయం బయట ఫుట్‌పాత్‌పై కూర్చున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్

# అమాత్యుడి అలక!

- బల్కంపేట ఎల్లమ్మ సాక్షిగా ప్రొటోకాల్ రచ్చ.. వీఐపీ లైన్‌లోకి భక్తులు.. తోపులాట
- కిందపడిన మేయర్.. మంత్రి పొన్నంకు స్వల్పగాయాలంటూ నెట్టింట వార్తలు
- పట్టు వస్త్రాలతోనే రోడ్డు డివైడర్‌పై బైఠాయింపు.. ఏర్పాట్లు సరిగా లేవంటూ ఆగ్రహం
- కలెక్టర్ నచ్చజెప్పడంతో గుడిలోపలికి మంత్రి.. తోపులాటలో కుట్రకోణం: మంత్రి కొండా

› 5

# ఖమ్మం పోడు రైతు ఆత్మహత్యాయత్నం

## పోలీసుల వేధింపులు భరించలేకే

- రైతు భూమికి అడ్డదారిలో కానిస్టేబుల్ పాస్‌బుక్.. సీఐ వత్తాసు
- 15 ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూమి దక్కదని మనస్తాపం
- ప్రాణాపాయ స్థితిలో ప్రసాద్.. ఖమ్మం జిల్లా అలీనగర్‌లో ఘటన



రఘునాథపాలెం, జూలై 9 : పోలీసుల వేధింపులు తాళలేక పోడు రైతు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రజబ్ అలీనగర్‌లో సోమవారం రాత్రి చోటుచేసుకున్నది. బాధిత రైతు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. అలీనగర్‌కు చెందిన బోడా ప్రసాద్, లలిత దంపతులు. వీరు గ్రామ పరిధిలోని 7 ఎకరాల భూమిలో 15 ఏండ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఖమ్మం నగరానికి చెందిన లక్ష్మణ్ అనే కానిస్టేబుల్ ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారు పాస్ పుస్తకం తెచ్చుకొని కొద్దిరోజులుగా ప్రసాద్ భూమి వద్దకు వచ్చి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాడు. పోడు రైతు › 10వ పేజీలో













# ఖజానాకు కిక్కు

- సర్కారు నడవాలంటే మద్యం తాగించాల్సిందే!
- రూ.45 వేల కోట్ల ఆదాయం లక్ష్యంగా ప్రణాళిక
- గత ఏడాది కంటే భారీగా పెరిగిన అమ్మకాలు

**ఆరునెలల్లో ఆదాయం 23 వేల కోట్లు**

హైదరాబాద్, జూలై 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి మద్యం కిక్కు ఎక్కింది. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు త్వరగా ప్రజలకు అందాలంటే జనాలకు మద్యం తాగించాల్సిన గత్యంతరం ఏర్పడింది. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రభుత్వం మద్యం అమ్మకాలు ప్రోత్సహిస్తుండటం ఇందుకు కారణం. దీంతో ఎక్సైజ్‌శాఖ ఈ ఏడాది అనుకున్న రూ.45 వేల కోట్ల లక్ష్యాన్ని చేరుకునేట్టు కనిపిస్తున్నది. 'రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తూ ఖజానా నింపుకుంటున్నది. రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా తయారుచేస్తున్నది' అని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రచారం చేసింది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా బెల్ట్‌షాపులను రద్దు చేస్తామని



మ్యానిఫెస్టోలో ప్రకటించింది. రాష్ట్రంలో 60 వేలకు పైగా బెల్ట్‌షాపులు ఉన్నాయని, వాటిని తొలగిస్తామని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి కూడా చెప్పుకొచ్చారు. కానీ, అధికారంలోకి వచ్చి ఏడు నెలలవుతున్నా వాటిపై కనీస చర్యలు › 10వ పేజీలో

## సింగరేణి కార్మిక సంఘాలపై

# ఉక్కుపాదం

కేంద్రం వ్యూహరచన... రాష్ట్రం ఆచరణ...



- వేలం వ్యతిరేక ఆందోళనలను అణచివేసే వ్యూహం
- ఉద్యమ ప్రభావం దేశవ్యాప్తంగా పాకకుండా చర్యలు
- సింగరేణి కార్మిక సమాఖ్యను బూచిగా చూపే ప్రయత్నం
- రమాకాంత్ అక్రమ అరెస్ట్ అందులో భాగమేనని విమర్శ
- మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య

కరీంనగర్, జూలై 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బొగ్గు గనుల ప్రైవేటీకరణ, వేలానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక సంఘాలను అణచివేయాలన్న వ్యూహంలో భాగంగానే సికాస మాజీ నాయకుడు రమాకాంత్ అలియాస్ మహ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్‌ను అరెస్టు చేశారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అణచివేత చర్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తెరలేపాయన్న అనుమానాన్ని కార్మికసంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. కొద్దిరోజులుగా › 10వ పేజీలో

### అప్పుల బాధతో మహిళా కౌలురైతు ఆత్మహత్య

› 10

### రాష్ట్రంలో డీఏపీ కొరత

- ఈ నెల వరకు 1.9 లక్షల టన్నులు అవసరం
- కేంద్రం సరఫరా చేసింది 43 వేల టన్నులే
- ఎరువులు అందక రైతులకు తీవ్ర ఇక్కట్లు

› 5

### నేటి నుంచి రైతుభరోసా సదస్సులు

- ఉమ్మడి జిల్లాలవారీగా 23 వరకు నిర్వహణ
- రైతుల నుంచి అభిప్రాయాల సేకరణ
- ఆ తరువాత క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక
- సీఎం విధించిన గడువు 15లోగా నివేదిక లేనట్టే?
- అసెంబ్లీ సమావేశాల్లో చర్చ కూడా డౌటే
- పెట్టుబడి సాయం పంపిణీ మరింత ఆలస్యం!

› 5